


# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 10 జనవరి 2024 : పేజీలు 8


## అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గౌతమి నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చేపట్టవల్సిన పలు అభివృాఎద్ధి పనుల పై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని తెలిపారు. దశల వారిగా మిగతా 3లో

# బస్తీలో కిషన్ రెడ్డి పర్యటన



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ రోజు సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి డివిజన్లోని ఇందిరా నగర్ మేడిబావి ప్రాంతాల్లో బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రివర్యులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి పలు కాలనీలో బస్తీలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల వద్దకు వెళ్ళడం జరి గింది. పలు బస్తీల్లో కాలనీలో ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారు లకు తెలియజేసి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. పార్లమెంటు సభ్యుని బడ్జెట్ ద్వారా అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయి స్తానని ఏ సమస్యను నేరుగా నన్ను సంప్రదించి వాటిని పరిష్కరిం చుకోవాల్సిందిగా ప్రజలకు తెలియజేయడం జరిగింది. మిగతా 2లో

# జోరుగా 3వ రోజు కృతజ్ఞత యాత్ర



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బు ల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తనను గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలువుతూ చేపట్టిన కృాఎతజ్ఞతా యాత్ర మంగళవారం 128- చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బీ.నగర్ వద్ద ప్రారంభమై పద్మశాలి నగర్, వివేకానంద నగర్, శ్రీనివాస్ నగర్ ల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తమ ప్రతినిధిగా రాష్ట్రంలోనే 85576 ఓట్ల అత్యధిక మెజారిటీతో ముచ్చటగా మూడవ సారి అసెంబ్లీ వైపు అడుగులు వేయించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ధన్యవాదాలు చేయడమే ఎజెం డాగా ఈ యాత్ర ప్రారంభించా మన్నారు. రానున్న రోజుల్లో నియోజక వర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎల్.బీ.నగర్ కాలనీ వాసులు ప్రకాష్, ప్రభాకర్ గుప్తా, కోయ్యాడ సురేష్, రాజ బ్రహ్మం నర్సయ్య, బాల్ రాజ్, ఉమా శంకర్, జగన్, స్వర్ణలతా రెడ్డి అలాగే వివేకానంద నగర్ కాలనీ వాసు లు చందు, విజయ లక్ష్మి, 128 డివిజన్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, మాలతి, గోపాల్, అలీ, చాంద్ పాషా, మమత, నరసింహ, వుందరీకం, గుండప్ప, ఏసప్ప, పద్మశాలి నగర్ కాలనీ వాసులు కాలనీ అధ్యక్షులు సాయి, జ్యోతి, భావన, స్వ రూప, శ్రీనివాస్ నగర్ వాసులు కాలనీ అధ్యక్షులు దాసరి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి జి.నాగేష్, కోశాధికారి మేకల శంకర్, గోపాల్, రామకృాఎష్ణ, వెంకట స్వామి, విఠల్, రవీందర్, దాసరి శ్రీనివాస్, డి.పాండు, స్వప్న, విజయలక్ష్మి, రేణుకా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, మక్సూద్ అలీ, కే.పీ. వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### 130కిలోల గంజాయి స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గంజాయిని తరలించే,అమ్మే ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 130కిలోల గంజాయి,ఓ బొలేరో వాహనం,మారుతి షిఫ్ట కార్,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ నార్త్ జోన్ అదనపు డి.సి.పి. జి. మధుసూదన్‌రావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....జీడిమెట్ల సుభాష్‌నగర్‌లోని ఇండస్ట్రీయల్ ఏరియాలో నివసిస్తున్న జై సింగ్ భాటీ (44),షాపూర్‌నగర్ జీడిమెట్ల హెచ్ఎంటి సోసైటీ మిగతా 2లో

# అభివృద్ధికి కృషి చేస్తా

**మొదటి పేజి తరువాయి :**అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తి గా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను పరిగణలోకి తీసుకోని ,వారి విజ్ఞప్తి మేరకు కాలనీ లలో స్వయంగా ఇంటిటికి తిరుగుతూ ప్రజల నుండి తెలుసుకొని సత్వర పరిష్కారమే గా ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల ను పరిగణలోకి తీసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలి య చేసారు. అదేవిధంగా గౌతమీ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలియచేసారు. గతంలో సెల్లర్ తీయడం వలన రోడ్డు దెబ్బతిని మ్యాన్ హోల్స్ కుంగిపోవడం జరిగిందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రహరి గోడ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగింది అని అన్నారు. అన్ని చర్యలు తీసుకున్నా తర్వాత ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే డ్రైనేజీ నిర్మాణం రోడ్డు నిర్మాణము పనులు చేపట్టి యథాస్థితికి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. రోడ్డు ను త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కాలనీలలో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజి, మంచి నీరు , రోడ్లు , వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృాఎష్టికి తీసుకువచ్చారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృాఎద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృాఎషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏ చిన్న సమస్య ఐన తన దృాఎష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ సుస్మిత, టౌన్ ప్లానింగ్ టిపిఎస్ సోమేశ్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలో కిషన్ రెడ్డి పర్యటన

**మొదటి పేజి తరువాయి :**వచ్చే ఎన్నిక లలో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి నరేంద్రమోడీని మూడవసారి ప్రదానమంత్రి చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు. పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీని ఆశీర్వదించి పెద్ద మెజారిటీతో గెలిపించాలని కోరారు. శ్రీరాముని అక్షింతలను ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ కార్తిక రెడ్డి, రవి ప్రసాద్ గౌడ్, పోచయ్య, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష గౌడ్, కన్నాభిరామ్, శారద, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, శ్రీధర్ రావు, హనుమంతు ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, అనిత, మదెర్ల శ్యాంసుందర్, ఆకారం రమేష్, నీలం శ్రీనివాస్, పలువురు కాలనీ అధ్యక్షులు సీనియర్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**మొదటి పేజి తరువాయి :**ప్రాంతంలో నివసిస్తున్న రూప్‌చంద్ కచ్‌వా (27),జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ పర్‌మార్ (35)లు స్నేహితులు. వీరు వేర్వేరు వ్యాపారాలు నిర్వహించినప్పటికి,వ వారికి ఆ వ్యాపారాల్లో నష్టాలేతప్ప,లాభాలు కలుగలేదు. దీంతో వీరంతా సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయిని అమ్మేందుకు ఓ ప్రణాళికను రచించారు. అందులో భాగంగా కల్సి అధికంగా డబ్బులు సంపాదించేందుకు నాలుగు నెలలక్రితం మంగీలాల్,ధర్మేంద్రనుకల్సి గంజాయిని సరఫరా ,అమ్మకం గురించి ఒప్పందాలు చేసుకున్నారు. రాజమండ్రిలో రంజన్ అనే వ్యక్తిని సలహా ప్రకారం హైదరాబాద్‌లో గంజాయి అమ్మకానికి మంచి డిమాండ్ ఉందని సలహా ఇవ్వడంతో, వారు ఈ వ్యాపారం చేపట్టేందుకు ఒప్పుకున్నారు. అందులో భాగంగా ఏ-1 జై సింగ్ భాటీ,ఏ-2 రూప్ చంద్,ఏ-3 ప్రేమ్‌కుమార్ పర్‌మార్‌కల్సి గంజాయిని కొనుగోలు చేసేందుకు తగిన పథకం రచించారు. రెండు లక్షలనుంచి 6లక్షలవరకు గంజాయిని రాజమండ్రినుంచి నగరానికి తరలించేందుకు తగిన ఒప్పందం చేసుకున్నారు. అందులో భాగంగా ఈనెల 6వ తేదిన మహేంద్ర బొలెరో వాహనం,రిజిస్టర్‌కాని మారుతి షిఫ్ట్ కారును గంజాయిని తరలించడంలో వాడుకున్నారు. ఈముగ్గురు మంగీలాల్,, దర్మేంద్రలనుంచి సుమారు 6లక్షలమేరకు గంజాయిని కొనుగోలు చేశాడని,వీరంతాకల్సి కొంతమేరకు డబ్బులు వేసుకుని గంజాయిని కొనుగోలుచేసి,కమీషన్ పద్ధతిలో వీటిని అమ్మేవారు. వీరంతా వేర్వేరుగా వాహనాల్లో గంజాయిని అమ్మేవారు. ఈనెల8 తేదిన మధ్యాహ్నం ఏ-1,నుంచి ఏ-3వరకుకల్సి బోయిన్‌పల్లిలోని డైమండ్ పాయింట్‌వద్ద మహేంద్ర బొలెరో పిక్‌అప్,మారుతి షిఫ్ట్‌కారులో గంజాయితో వెళ్ళుతుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు అక్కడే మాటువేసిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల సిబ్బంది ఈ రెండు వాహనాలను తనిఖీ చేయగా,ఏకంగా వాటినుంచి 130కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. మధుసూదన్‌రావు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులను పట్టుకుని విచారణ నిమిత్తం బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించినట్లు,మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్ జోన్ డి.సి.పి. రోహిణి ప్రియదర్శిని,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. శ్రీబాలా డి,అదనపు డి.సి.పి. ఏ.వి.ఆర్. నర్సింహారావు,బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. వివిఎస్. రామలింగరాజు,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాదు,బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మినారాయణరెడ్డి,ఎస్.ఐ.లు ఎం. ఆనంత చారి,సాయి రాం,రాఘవేంద్రరెడ్డి,ఏ. నాగేంద్రబాబు ,పి.సి.లు మహ్మద్ ఏజాజ్,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన ఆర్జీదారుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమహాత్మా జ్యోతిరావుబా ఫూలే ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ఆర్జీదాఉలతో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా వారితో మాట్లాడారు. ఆర్జీదారుల సమస్యలను తెలుసుకుని,దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించనున్నట్లు ఆర్జీదారులకు ఆయన వివరించారు. ప్రత్యేక కౌంటర్లద్వారా ఆర్జీదారులనుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్ ప్రజావాణి నిర్వహణను తగిన సమన్వయం చేశారు.

## శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తా సిఐ శ్రీనివాసరావు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృాఎష్టి సారిస్తానని జీడిమెట్ల సిఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీడిమెట్ల సిఐ శ్రీనివాసరావుని కలిసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పార్టీ నాయకులు మంగళవారం మర్యాదకు పూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్ట పరిధిలో ఎలాంటి సహాయ సహకారాలకు ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, మట్ట నరసింహులు మాల, ఇస్రాం, రమేష్ మాదిగ, మహిళా నాయకురాలు నడిమి దొడ్డి సలోమి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్‌పిటిసి రవితేజకు వికారాబాద్ జడ్‌పి చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 09): మాడ్గుల మండల మాజీ జడ్‌పిటిసి, రైతుసమన్వయసమితి మండల అధ్యక్షులు పగడాల రవితేజ గతకొంత కాలంగా హృద్రోగ సమస్యతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇర్విన్‌లోని స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ చైర్మన్ పట్నం సునితామహేందర్‌రెడ్డి మంగళవారం ఇర్విన్ గ్రామానికి చేరుకొని మాజీ జడ్‌పిటిసి రవితేజను పరామర్శించి ఆరోగ్యస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, అండగా తామున్నామని ఆమె మాజీ జడ్‌పిటిసికి భరోసా ఇచ్చారు. జడ్‌పి చైర్మన్ వెంట బిఆర్ఎస్ నాయకులు పబ్బు యాదయ్యగౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం మాడ్గుల అధ్యక్షులు గౌని వెంకటేష్‌గౌడ్, మాజీ జడ్‌పిటిసి కుటుంబీకులు ఉన్నారు.

## వృద్ధురాలి మెడలో రెండు తులాల బంగారం, నగదు అపహరణ

★ ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 09) : ఓ వృద్ధురాలి మెడలో నుంచి రెండు తులాల బంగారం, రూ.5వేలు నగదును గుర్తు తెలియని వ్యక్తి అపహరించిన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి పేట గ్రామానికి చెందిన కొవ్వూరు లక్ష్మీ (74) రెండు నెలలుగా నగరంలోని మీర్‌పేట్ లో ఉంటున్న తన చిన్న కూతురు దగ్గరే ఉంటుంది. ఈ నెల 7న పెన్షన్ డబ్బులు తీసుకోని తన స్వగ్రామం నుండి తిరిగి వస్తుండగా అదే రోజు సాయంత్రం ఎంజీబీఎస్ బస్టాండ్‌లో బస్ దిగిన వెంటనే, అక్కడే ఉన్న ఒక ఆటో డ్రైవర్‌ని పిలిచి మీర్‌పేట్ పోవాలని అడగగా అతను రూ.200 అడిగాడు. అందుకు వృద్ధురాలు ఒప్పుకొని ఆటో ఎక్కి అక్కడి నుండి బయలుదేరింది. ఆటో డ్రైవర్ గుర్తు తెలియని ప్రదేశానికి తీసుకెళ్లి వృద్ధురాలి మెడలో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెలతాడు, రూ. 5వేలు నగదు, ఒక సెల్‌ఫోన్ ఆమె దగ్గరి నుండి అపహరించుకొని పారిపోయాడు. వృద్ధురాలు బస్ ఎక్కి రంగాపూర్ గ్రామంలో దిగిన వృద్ధురాలు ఆ తర్వాత మంచాల పోలీస్ స్టేషన్ కు చేరుకొని పిర్యాదు చేసింది. అనంతరం పోలీసులు వృద్ధురాలిని మీర్‌పేట్ లోని తన కూతురు ఇంటికి క్షేమంగా చేర్చారు. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# విపణిలోకి క్సియోమి 5జి హ్యాండ్‌సెట్ రెడీమి నోట్ 13 సిరీస్ విడుదల

## నిత్యజీవితంలో బాగమైన ఫోన్ వినియోగం : నటి హిమజా



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్మార్ట్ ఫోన్ ల తయారి సంస్థ క్సియోమి గ్లోబల్ తమ సరికొత్త క్సియోమి 5 హ్యాండ్సెట్ రెడీమి నోట్ 13 సిరీస్ ను తెలంగాణలోని హైదరాబాద్ మార్కెట్ లో విడుదల చేసింది. గచ్చిబౌలి లోని సెల్ బే స్టోర్ వేదికగా టాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ హిమజా మంగళవారం నాడు సెల్ బే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు, సయెద్ అన్వార్, జోనల్ హెడ్, మోహమద్ ఇఫ్తేకర్ (నేషనల్ రిటైల్ మార్కెటింగ్ మేనేజర్ ఫర్ ఆర్గనైజ్డ్ ట్రేడ్) లతో కలిసి ఈ సిరీస్ ను విడుదల చేశారు. ఈ సిరీస్ స్పెషల్ ఫీచరైవ ఐపీ 68 వాటర్ రెసిస్టంట్ గల ఈ ఫోన్ ను హిమజా, ప్రయోగాత్మకంగా మినీ వాటర్ టబ్ లో ఉంచి, కొద్ది సేపటి తరువాత నీటి లో నుండి తీసిన ఫోన్ తో ఫోటోలు దిగుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా నటి హిమజ మాట్లాడుతూ తెలంగాణ లో అత్యంత వేగవంతంగా విస్తరిస్తున్న సెల్బే లో రెడీమి నోట్ 13 5 సిరీస్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచం లో ఎక్కడా ఉన్నా ఈ మొబైల్ ఫోన్ వ్యవస్థ మానవ సంబంధాలకు చేరువలో ఉంచుతోందన్నారు. ఈ సందర్బంగా సెల్ బే ఫౌండర్ , మేనేజింగ్ డైరెక్టర్ సోమా నాగరాజు మాట్లాడుతూ , తమ సంస్థ సెల్ బే ఎల్లప్పుడూ వినియోగదారులకు కు సరికొత్త ప్రొడక్ట్స్ అందిస్తుందని, ఇందులో భాగంగా రెడీమి నోట్ 13 5 సిరీస్ లాంచ్ తమ వద్ద విడుదల కావడం ఆనందంగా ఉందన్నారు.సుదీప్ నల్లచెరు, డైరెక్టర్ ఫర్ మార్కెటింగ్ మాట్లాడుతూ నిరంతరం మారుతున్న కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ లను మలుచుకుంటూ వారికీ సరికొత్త షాపింగ్ ఎక్స్పీరియన్స్ అందిస్తున్నామన్నారు.

# ఫిబ్రవరిలో హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : బుక్ ఫెయిర్ ఆఫీస్ లో అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన బుక్ ఫెయిర్ సెక్రటరీగా ఆర్ వాసు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా 36వ హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ తేదీలను కార్యవర్గ సభ్యులు ఖరారు చేశారు. ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు ప్రతి ఏటా జరిగే ఎన్టీఆర్ స్టేడియంలోనే ఈసారి కూడా ఉంటుందని, పుస్తక ప్రియులకు పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి పి రాజేశ్వరరావు, మాజీ కార్యదర్శి శృాఎతికాంత్ భారతి, ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, కోయ చంద్రమోహన్ లు, సహాయ కార్యదర్శి శోభన్ బాబు, జనార్ధన్ గుప్తా, కవి యాకూబ్, శ్రీకాంత్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుంది. - జే.రామకృష్ణ

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 3 అన్నానగర్ , ఎన్టీఆర్ విగ్రహం దగ్గరలోని కాలనీలో మంగళవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ రామకృాఎష్ణ గారు ప్రారంభించారు. కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ అభివృాఎద్ధి అంతా కూడా ప్రధాని నరేంద్రమోదీ నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుంది అని, గతంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృాఎద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ని గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి కంటోన్మెంట్ ను మరింత అభివృాఎద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వారితో పాటు బిజెపి నాయకులు బే ఎన్ శ్రీనివాస్ , అరుణ్ , ప్రవీణ్ ,హరి, భాస్కర్, మరియు బిజెపి కార్యకర్తలు, కాలనీ వాసులు ఉన్నారు.





కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా నియమితులైన ఐఏఎస్ అభిలాష అభినవ్ ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెచ్ఎంటి శాతవాహన నగర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కాలనీ కమిటీ సభ్యుల సమక్షంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం గౌరవ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సీతారాముడు, జనరల్ సెక్రటరీ యాదిరెడ్డి, ట్రెజరర్ మదన్మోహన్, మాజీ జాయింట్ సెక్రటరీ వెంకట్రామరెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు, హెచ్ఎంటి టీజేఏసీ వ్యవస్థాపకులు అందె నరసింహా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, ప్రకాశ్, వెంకటరావు, హనుమంతరాజు, రామనాథం, సత్యనారాయణ, బాబురావు, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

# జేఎన్టీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నర్సింహారెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్(డి ఎస్ ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ జేఎన్టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ కట్ట నరసింహ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నరసింహారెడ్డి మాట్లాడుతూ డి ఎస్ ఎఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం డి ఎస్ ఎఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీ డి ఎస్ ఎఫ్ ఇంచార్జ్ లు జేఎన్టీయూ ప్రొపెసర్ కట్ట నరసింహ రెడ్డి కి పూల మొక్క, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నరసింహారెడ్డి గతంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ గా పని చేస్తున్నప్పుడు సాంకేతిక విద్యార్థుల కోసం ఇంజనీరింగ్ స్టార్ట్ చేసిన ఘనత ప్రొఫెసర్ కట్ట నరసింహ రెడ్డి ది అని కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందు వరుసలో ఉండి కొట్లాడిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెలంగాణ వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు. అదే విధంగా విద్యార్థి సంఘం స్థాపించినది మొదలు ఇప్పటివరకు అనేక విజయాలు పోరాడి సాధించుకున్నవే దీనిలో ముఖ్యంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాదిమంది విద్యార్థులకు జీవితం నిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమా ను 2020లో పోరాడి సాధించింది అని అన్నారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి



స్పాట్ అడ్మిషన్ పెట్టించడం జరిగింది అని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం యూనివర్సిటీలలో బీటెక్ సీట్లు పెంపుకై పోరాడి సాధించింది అని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇనిస్ట్రాంట్ పరీక్ష విధానంను పోరాడి సాధించింది అని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను పోరాటం చేసి సాధించిందన్నారు.పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృాఎషి చేసింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్(డి ఎస్ ఎఫ్) జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంచార్జ్ అభిషేక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంఛార్జ్ టకుమాళ్ళ ప్రదీప్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల సోను తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: L.B.NAGAR**
O.S.No.2583 OF 2022
Between :
NEST THE SCHOOL (Rep. by its authorised Signatory Y Phanidhar ..Plaintiff
And
Tatipalli Balamani & Others ..Defendants
Whereas the above named plaintiff herein has filed the above Suit 0.S.No.2583/2022 for Perpetual Injunction against the Defendants herein. The notices sent to the Defendants was returned unserved, the Hon'ble Court granted the substituted service of summons to the Defendants.
Defendant No 1.: Tatipalli Balamani W/o G Ramesh aged 51 years, Occ: Housewife
Defendant No 2 : G Ramesh S/o G Sadasivudu aged 54 years, Occ: Doctor
Both Residents of Flat No 101, Plot No 19 & 31, Suryanilayam Lane, Vahini Nagar, Near Diamond Point, Trimalghery, Manovikas Nagar, 500 009 and the same is posted for his appearance on 15-02-2024. Defendants are directed to appear before the above court with his/her counter if any otherwise the matter will be heard exparte.
(BY ORDER OF THE COURT)
**K.SUNIL GOUD, V.KIRAN KUMAR**
Advocates,
H.No.5-10-180/1, Hill Fort Road, Naubath Pahad, Hyderabad - 500 001,
Phone : 9848933581

**IN TI IL COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE. MEDCHAL MALKAJGIRI DISTRICT :: L.B.NAGAR**
I.A No 172 OF 2022
IN
O.S.No. 2583 OF 2022
Between :
NEST THE SCHOOL (Rep. by its authorised Signatory Y Phanidhar ..Petitioner/Plaintiff
And
Tatipalli Balamani & Others ..Respondents/Defendants
Whereas the above named petitioner herein has filed the above Suit O.S.No.2583/2022 for Perpetual Injunction against the Defendants herein and I.A No 172/2022 was filed for grant of ad-interim injunction. The notices sent to the Respondents/ Defendants was returned unserved, the Hon'ble Court granted the substituted service of summons to the Respondents/Defendants.
Defendant No 1. : Tatipalli Balamani W/o G Ramesh aged 51 years, Occ: Housewife, Defendant No 2 : G Ramesh S/o C Sadasivudu aged 54 years, Occ: Doctor Both Residents of Flat No 101, Plot No 19 & 31, Suryanilayam Lane, Vahini Nagar, Near Diamond Point, Trimalghery, Manovikas Nagar, 500 009 and the same is posted for his appearance on 15-02-2024. Respondents/ Defendants are directed to appear before the above court with his/her counter if any otherwise the matter will be heard exparte.
(BY ORDER OF THE COURT)
**K.SUNIL GOUD, V.KIRAN KUMAR**
Advocates,
H.No.5-10-180/1, Hill Fort Road, Naubath Pahad, Hyderabad - 500 001,
Phone : 9848933581

# దళితులకు ఇచ్చిన వాగ్దానాలు చిత్తశుద్ధితో అమలు చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్



హిమాయత్ నగర, మేజర్ న్యూస్ : సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అట్టడుగున ఉన్న దళితుల జీవితాల్లో సమూల మార్పులు తెచ్చే విధంగా దళితుల ఆకాంక్షలు నెరవేర్చాలని, ఎన్నికలకు ముందు దళితులకు ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు మంగళ వారం రోజున దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ ) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాజ్ బౌదుర్ గౌరు హాల్, హిమాయత్ నగర్ లో బందెల నర్సయ్య అధ్యక్షతన జరిగింది . డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ.... గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసిందన్నారు మూడెకరాల భూమి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు వంటి ముఖ్యమైన పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు పో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత బంధు 10లక్షల నుంచి 12 లక్షలకు పెంచి ఇస్తామన్న మాట నిలబెట్టుకోవా లన్నారు పదేండ్ల కాలంలో కొత్తగా ఎవరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని రేషన్ కార్డుకు నిజమైన లబ్ధిదారులైన దళితులకి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని. గత కొన్ని సంవత్సరా లుగా ప్రభుత్వ భూముల లో సేద్యం చేస్తున్న దళితులకు పట్టాలి ఇవ్వాలి.దళి తులకు ఇచ్చిన వాగ్దానాల నీటిని క్రమ పద్ధతిలో చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేస్తే హర్షం వ్యక్తం చేస్తామని ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే ప్రతిఘటిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కే యేసు రత్నం, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేవర్స్ ఏ రాజ్ కుమార్, జె కుమార్, బి లక్ష్మీపతి, సలిగంటి శ్రీనివాస్, రత్నకు మారి, సుగుణ, ఉప్రశీ, కే సహదేవ్, కే వెంకట స్వామి, రాజరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# అంబీర్ చెరువును అభివృద్ధి చేయండి

## కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అతిపెద్ద అంబీర్ చెరువును, టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృాఎద్ధి చేసి ఆహ్లాదకారంగా ప్రజలకు ఉపయోగపడే విదంగా చేయాలనీ కోరారు. ఈకార్యక్రమంలో పల్నాటి అశోక్, జీతేందర్, వుషపేందర్, అల్వల రమేష్, నాగరాజు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## 'ఫ్రీబస్ మహిళలు ఆత్మగౌరవం' పై కవి సమ్మేళనం

ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఫ్రీబస్ మహిళలు ఆత్మగౌరవం పై ఈనెల 11న సిటీసెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లిలో ఉదయం 10గం.లకు కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలుగురాజ్యం కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపరాజు రవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సంస్థ నూతనసంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ ఉంటుందన్నారు. యువ నృత్యకారిణి అర్చనకు ఆత్మీయ సత్కారంతో పాటు యం.బాలగంగాధరయ్య రచించిన భానుతేజం-నవల ఆవిష్కరణ నిర్వహిస్తున్నామన్నారు. పుస్తక పరిచయం కవి రఘుశ్రీ చేస్తారని తెలిపారు. కవులుపెద్ద సంఖ్యలో హాజరుకావలని ఆయన కోరారు. వివరాలకు 6281129678/8790874028 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ కార్యద ర్శి పి.పద్మజ హాజరవుతారని తెలిపారు.

# వైభవంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఏ ఎల్ టౌన్ షిప్ లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ చందామా రక్షన్ గురుస్వామి, అరుణ్ గురు స్వామి ఆశీస్సులతో అర్ కే పటేల్ తనయుడు ప్రమోద్ గంట స్వామి ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. అయ్యప్పమాల ధరించిన 41 రోజుల పాటు అత్యంత కఠిన దీక్షలు చేబూని ప్రతిరోజూ పూజలు నిర్వహించిన సుమారు 45 మంది అయ్యప్పలు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణఘోష చేస్తూ భక్తి పారవశ్యం నడమ వైభవంగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనిసాగించారు. అనంతరం అయ్యప్ప మాలాధారులతో కలిసి కార్పొరేటర్ అలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మురళీధరన్ గురుస్వామి, సాగర్ గురుస్వామి, మూర్తి గురుస్వామి, విజయ్ గురుస్వామి, శేఖర్ స్వామి, సూర్య కిరణ్ స్వామి, మధు స్వామి, చిన్న స్వామి, ఫతేనగర్ శివాలయం కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల పాటు సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలు-అల్వాల సువర్ణ



సావిత్రీబాయి ఫూలే 193వ జయంతిని నెలరోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలంగాన విశ్వబ్రాహ్మణ మహిళాసమితి రాష్ట్ర అధ్యక్షురాలు అల్వాల సువర్ణ తెలిపారు. సంస్థ కార్యాలయంలో ఈ వేడుకలను ప్రారంభించామన్నారు. నారీశక్తికి సావిత్రీబాయి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విశ్వబ్రాహ్మణ మహిళలు రాజ్యాధికారదిశగా సాగాలని పిలుపునిచ్చారు.మహిళలకు ఇళ్ళు..ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్నికోరారు. బి.నాగమణి, ఎస్.రజని, వరలక్ష్మి,నీలమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నగరంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సావిత్రీబాయిఫూలే జయంతిని జరుపుతున్నామన్నారు.బీసీ మహిళానేత భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వబ్రాహ్మణ మహిళలను అభినందించారు. **-ముషీరాబాద్,మేజర్న్యూస్**

# దేశవ్యాప్తంగా బీసీ కుల గణనను చేపడితే కాంగ్రెస్ గెలిచేందుకు సహకరిస్తాం

## ఏఐబిసిఎఫ్ జాతీయ అధ్యక్షులు, ఎన్సీబీసీ మాజీ చైర్మన్ జస్టిస్ వి ఈశ్వరయ్య వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా జనగణనలో బీసీల కుల గణన ను జరువుతామంటున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బీసీల మద్దతు ఉంటుందని ఏఐబిసిఎఫ్ ప్రెసిడెంట్ జస్టిస్ వి ఈశ్వరయ్య వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ (ఏ ఐ బి సి ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయ్ భాస్కర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ, దేశవ్యాప్తంగా ఉన్న 30 బీసీ కులాల నేతలతో మాట్లాడేందుకు అవకాశం కల్పించార నీ అన్నారు. 372 ఏ 1,2 ప్రకారం బీసీజనగణన దేశవ్యాప్తంగా చేయాలని తెలిపారు. 342 ఏ3 ప్రకారం ప్రతి రాష్ట్రంలో బీసీల కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో 86% బడుగు బలహీన వర్గాల వారు చట్టసభలకు దూరంగా ఉన్నారని అన్నారు. కేవలం 17 శాతం ఉన్న అగ్రకులాలు మాత్రమే రాజ్యాధికారంలో ముందు వరుసలో ఉన్నాయని ఆవేదన చెందారు. బీసీ ప్రధానిగా ఉన్న మోడీ పాలనలో సామాజిక న్యాయం జరగడం లేదని వెల్లడించారు. న్యాయస్థానాలలో న్యాయమూర్తులు, గవర్నమెంట్ ప్లీడర్లు, అటార్నీ జనరల్ ,పీపీ, నామినేటెడ్ పదవులు బీసీలకు శూన్యంగా ఉన్నాయని తెలిపారు. బీసీలకు కుల గణనతో వారి దామాషా ప్రకారం రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీకి రానున్న పార్లమెంటు ఎలక్షన్లో మద్దతు తెలువుతామని అన్నారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ వరంగల్ సభలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 46 శాతానికి పెంచుతామని మాట ఇచ్చాడని అన్నారు. దీనికి అనుగుణంగా 20 రోజుల్లో జరపనున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లలో రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే, ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల కులగణనను రాష్ట్రంలో జరువుతామని కాంగ్రెస్ పార్టీ తమ మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. దేశంలో అగ్రవర్ణాలకు చెందిన ప్రధానులు విపి సింగ్, అర్జున్ సింగ్ లు బీసీలకు విద్యా ,ఉద్యోగాలలో రిజర్వేషన్లను కల్పిస్తే ... బీసీ ప్రధానిగా ఉన్న మోడీ క్రిమిలేయర్ ను తెచ్చి బీసీ రిజర్వేషన్లను కొల్లగొట్టే ప్రయత్నం చేశాడని తెలిపారు. దేశంలో బీసీలు 60 శాతం ఉంటే వారికి ఉద్యోగాలలో రిజర్వేషన్లు 27% మాత్రమే కల్పించడం సిగ్గు చేయటన్నారు. బీసీ కార్డుతో ముఖ్యమంత్రి అయిన నరేంద్ర మోడీ తన పది సంవత్సరాల ఏలుబడిలో బీసీలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. మళ్లీ బీసీ కార్డుతో ప్రధాని అయ్యేందుకు దేశ పర్యటనకు ఈనెల 13 నుంచి సిద్ధమయ్యాడని ఎద్దేవ చేశారు. పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశపెట్టిన మోడీ మహిళా బిల్లులో బీసీ మహిళల వాటాను తేల్చకుండా, అగ్రకుల మహిళలను అందరం ఎక్కించేందుకు ముందు వరసలో నిలబడ్డాడని విమర్శించారు. రానున్న పార్లమెంటు ఎలక్షన్లో బీసీలు బిజెపిని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. బీసీలకు ఎవరు మేలు చేస్తే వారిని గుండెల్లో దాచుకుంటామని అన్నారు. బిజెపి ప్రభుత్వంలోని ఎన్డీఏ కూటమి భాగస్వాములు ఎందుకు బీసీ కుల గణన చేయాలని డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణనపై జస్టిస్ ఈశ్వరయ్య తో చర్చించి కుల గణన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో తాము ఢిల్లీలో దేశవ్యాపిత బీసీ నాయకులతో కలిసి బస్సు యాత్ర కాని ఉమ్మడి ప్రెస్ మీట్ కానీ బీసీ కుల గణన పై నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఏఐబిసిఎఫ్ జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రావు , ప్రవీణ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ హన్సరాజ్, సోషల్ జస్టిస్ ఫోరం వ్యవస్థాపకులు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ , బీసీ మహిళా నేత శ్రీదేవి, బీసీ సంక్షేమ సంఘం విద్యార్థినేత విక్రమ్ గౌడ్, నగేష్ ,లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ప్రతి కుమార్ గా పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పలువురు నాయకులు కొత్త రామారావు , షేర్ మణెమ్మ , కాసం మైపాల్ రెడ్డి , కుమారస్వామి గుమ్మడి రాజు యాకయ్య పంతులు, నరసింహ లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఘనంగా శ్రీ సప్త మాతృక దేవస్థానం వార్షికోత్సవం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని శ్రీ సప్త మాతృా ఎక దేవస్థానం వద్ద కాసాని కుటుంబ సభ్యులు, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ సప్తమాతృాఎక రాధమ్మ దేవిల, (పుష్కర కుంభాభిషేక సహిత) శతచండి యాగ పూర్ణాక పుష్కర మహా కుంభాభిషేకం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణగా ఒక్కో అవతారంలో ఒక్కో అమ్మవారు ఉంటారన్నారు. అమ్మవారిని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి,



కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, ఆగం రాజు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, కొలన్ వీరేందర్ రెడ్డి, కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఆదాయానికి గండి కొడుతున్న యాడ్ సంస్థలపై చర్యలు తీసుకోండి

## ప్రభుత్వానికి న్యాయవాది రాపోలు భాస్కర్ విజ్ఞప్తి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: మహానగరం పాలకమండలి ఆదాయానికి భారీ స్థాయిలో గండి కొడుతున్న కార్పొరేట్ యాడ్ సంస్థల అక్రమాలను అరికట్టాలని న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శోభా రెడ్డి, గణేష్ లతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా జంట నగరాల పరిధిలో యాడ్స్ నిర్వహణ కొనసాగుతుందని అన్నారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 68 కు విరుద్ధంగా ప్రకటనలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో బడా యాడ్ సంస్థల అవినీతి అక్రమాలు వారికి వత్తాసు పలుకుతున్న జిహెచ్ఎంసి అధికారుల పై సమగ్ర విచారణ జరిపేలా ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు ఆయన చెప్పారు. ఈ విషయంపై డిజిపి కి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు.



యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దప్పు గిరి బాబు ని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# రామ నామస్మరణతో హైదరాబాద్ మహానగరం అంతా మారుమోగిపోతుంది



## కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : రామా.. శ్రీరామా.. రఘురామా.. నామస్మరణతో హైదరాబాద్ మహానగరం అంతా మారుమోగిపోతుందని, ఆదర్శ వంతమైన రాజుగాను, మంచి స్నేహితుడుగాను కూడా రాముడే ప్రపంచానికి ఆదర్శం అని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం షాపూర్ నగర్ లో అయోధ్య నుండి వచ్చిన శ్రీరా ముని పూజిత అక్ష తలను మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. అంతకు ముందు అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షతలను షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో రామ భక్తుల చేతుల నుండి కుటుంబ సమేతంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని పూజిత అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీ రఘురాముని ఆశీస్సులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ



ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని, దేశమంతా రామమయం కావాలని ఆకాంక్షించారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామ మందిరం ప్రారంభోత్సవం అవుతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకోవాలని కోరారు.




కేపీహెచ్బ్ కాలని పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సి.హెచ్ వెంకన్న బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.యస్) అధ్యక్షులు కర్క నాగరాజు సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కుతాడి కృష్ణ, సప్పిడి భాస్కర్, కర్కచిన్న సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యుసూక్త నవగ్రహ రుద్ర చండీ హోమం





జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ నందు గల కాశీ విశ్వేశ్వరాలయంలో మంగళవారం మన్యుసూక్త నవగ్రహ రుద్ర చండీ హోమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరైన హోమం పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానందను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ హోమాలు, పూజల ద్వారా కార్యసిద్దితో పాటు వాతావరణంలోని చీడ పీడలు తొలగి ప్రజలు అయురారోగ్యాలతో జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎన్.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.శంకర్, కోశాధికారి జి. భవత్, ముఖ్య సలహాదారులు ఎం.చంద్రా రెడ్డి, పి. శివరాం రెడ్డి, దేవాలయ అధ్యక్షులు కె మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వర్ రావు, కోశాధికారి డి. సంజీవ రావు, సలహాదారులు పి. రాము, ఎన్. ఎల్.మోహన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ సిఐగా సిహెచ్ వెంకన్న బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి గోగికార్ శివకుమార్ ఆర్థిక సహాయం

కాప్రా డివిజన్ బంజారా కాలనీకి చెందిన ధీరావత్ పుష్ప భాయి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం తో వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి టీం శివ కాప్రా ద్వారా 5000/- ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీం శివ కాప్రా ద్వారా గోగికార్ శివకుమా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టీం శివ కాప్రా సభ్యులు మణికంఠ సాయి కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు



## రుషిల్ డెకర్‌కు భారత ప్రభుత్వం నుండి 3 స్టార్ ఎక్స్‌పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : లామినేట్ మరియు ఎమ్డిఎఫ్ ప్యానెల్ బోర్డులలో ప్రముఖ కంపెనీ అయిన రుషిల్డెకోర్, అంతర్జాతీయ వాణిజ్య రంగంలో గణనీయమైన విజయాన్ని సూచిస్తూ తాము 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్ను పొందినట్లు ప్రకటించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ (భారత ప్రభుత్వం) నుండి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వినూత్న డిజైన్తో నాణ్యతను కొనసాగించడంలో రుషీల్ డెకర్ యొక్క తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం. 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ సర్టిఫికేషన్ అనేది రుషీల్ డెకర్కు అపారమైన గర్వం మరియు ధృవీకరణ. ఇది ప్రపంచ మార్కెట్కు అత్యధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ గుర్తింపు మా విశ్వసనీయతను పెంచడమే కాకుండా విస్తరించిన క్షితిజాలకు మార్గం సుగమం చేస్తుంది. మరియు స్థిరమైన వృద్ధి అని రుషీల్ డెకర్ లిమిటెడ్ డైరెక్టర్ రుషీల్ ఠక్కర్ అన్నారు. మిస్టర్ ఠక్కర్ ఇంకా మాట్లాడుతూ, 3 స్టార్ ఎగుమతి గృహాల ధృవీకరణ పొందడానికి, మేము రూ. 250 కోట్ల ఎగుమతి లక్ష్యాన్ని సాధించాము. మేము ఇప్పుడు రాబోయే నాలుగు సంవత్సరాల వ్యవధిలో రూ. 500 కోట్ల ఎగుమతి మార్కును సాధించాలని మరియు 4 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ హోదాను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. . ప్రస్తుతం కంపెనీ ఆదాయంలో 26 శాతానికి పైగా ఎగుమతి ద్వారా వస్తుంది. మేము ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 51 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేస్తున్నాము. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో, రుషీల్ డెకర్ అసాధారణమైన ఎగుమతి పనితీరును ప్రదర్శించింది, 116.89 కోట్ల ఆదాయాలను సాధించడం ద్వారా అంచనాలను అధిగమించింది. ఈ అత్యద్భుతమైన విజయం దాని పొట్టితనాన్ని 3 స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్ స్థితికి పెంచడంలో కీలక పాత్ర పోషించింది. రుషీల్ డెకర్ యొక్క వేగవంతమైన వృద్ధి మరియు అంతర్జాతీయ వాణిజ్యం పట్ల నిబద్ధత - ఈ అద్భుతమైన పురోగతికి దారితీసింది.

## మల్కాజిగిరి డిసిపి పద్మజను అభినందించిన బిఆర్ఎస్ శ్రేణులు



కాప్రా,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన పి.వి పద్మజాను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బండారి నీలం రెడ్డి, పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం చిత్రపటాన్ని ఆమెకు బహుకరించారు. గతంలో మల్కాజిగిరి డిఎస్ పి గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని రామారావు అన్నారు. తిరిగి రాచకొండ కమిషనరేట్ లో డీసీపీగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. డిసిపి గా మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.



సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మంగళవారం కొమురవెల్లి దేవస్థానం పాలక మండలి నూతన చైర్మన్ పర్వటకం లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు బండారి నీలంరెడ్డి పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్‌లో పారిశుద్ధ్య సమస్యలపై అదనపు కమిషనర్ ఉపేంద్రను కలిసిన ఎమ్మెల్యే కౌసర్‌మొహియుద్దీన్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గలో నెలకున్న పారిశుధ్య సమస్యలపై కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా బల్దియా అదనపు కమీషనర్ ఉపేంద్రతోకల్సి చర్చించారు. అందుకు అదనపు కమీషనర్ ఉపేంద్ర త్వరలో తాను కార్వాన్ నియోజకవర్గంలో పర్యటించి, పారిశుధ్య సమస్యలను పూర్తిగా అధ్యాయనం చేస్తానని తగిన హామీ ఇచ్చారు.

## స్వామి వివేకానంద యువజన సంఘం నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఏ.ఐ.సి.సి.ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బద్దం సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం గాంధీభవన్‌లో ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ,టి.పి.సి.సి.వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ల సమక్షంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి.అధికార ప్రతినిధి రాంశెట్టి నరేందర్,సంఘం ప్రతినిధులు బద్దం సతీష్‌గౌడ్,సీనియర్ నేతలు నరేందర్,ఆశోక్,సంజయ్,హరి,శంకర్,చందుగౌడ్,సతీష్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా స్వామి వివేకానంద సంఘం ఆధ్వర్యంలో పలు సామాజీక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,గోషామహల్ నియోజకవర్గంలో సంఘం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి,స్థానికుల్లో చెరగనిముద్రను తమ సంఘం సంపాదించుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సంఘం తరపున పలు సేవా కార్యక్రమాలతోపాటు,బస్తీ సమస్యల పరిష్కారానికి తమవంతు పూర్తి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కరోనా కదలికల్ని అక్షరీకరించిన 'సుతారపు'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సుతారపు వెంకట నారాయణ (వారాసిగూడ) రచించిన కరోనా కదలికలు - కవితాసంపుటిలో 100 కవితలు ఉన్నాయి. కరోనాలో మౌనమే ఆయుధమని పేర్కొన్నాడు ఈ కవి(పే19). కడుపుతీపికోసం వలస నడకలు అని ఆయన పేర్కొన్నారు. (పే29). బహుళ జనులకు బంధీఖానా చేసిన కరోనాను అక్షరీకరించాడు కవి(పే39). దయ్యానికన్నా దయ లేనిది. దారికాచి దాడి చేస్తున్నదని కవి సుతారపుపేర్కొన్నారు(పే48). చైనాలో పుట్టిన కరోనా సామ్రాజ్యవాదులకు మించి అన్నిదేశాలను చుట్టిదాడి చేస్తున్న కరోనాను మావవత చూపమని యోచించమని కవి ప్రార్థించాడు(పే58). చిత్రాంగి,మాయలాడి,ప్రాణాంతకి,నవ్య,రాక్షసి ..అని కవి కరోనాను వర్ణించాడు(పే69). కానరాని క్రిమి ఏదో కసిచేష్టలతో కరోనారూపంలో ఖంగుతినిపిస్తుంది(పే. 79)అని వెంకటనారాయణ పేర్కొన్నారు. టక్కు టమారాలతో టెక్కులు కొడుతూ టీనేజీ వాళ్ళను కూడా టేకిట్‌ఈజీచేస్తున్నావే కరోనా-అని కవి ఆందోళన చెందుతున్నాడు. సహపంక్తి భోజనాలూసమావేశాల ఆర్భాటాలూ సామూహిక నడకలూ సక్కగా కట్టడి చేసావు కరోనా-అని కవి ఆవేదన చెందుతున్నాడు(పే98). గో బ్యాక్ కరోనా అని కవి కరోనా-కవి కరోనా లేని లోకాన్ని ఆశిస్తున్నాడు. (పే118).. ఇలా సుతారపు వెంకటనారాయణ తాజా కవిత్వం కరోనాకదలికలు మనల్నికరోనా కాలాన్ని గుర్తుచేస్తుంది!

## శ్రీ పురం కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం కాలనీలో పర్యటించారు. కాలనీలోని ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, రోడ్లు, త్రీఫేస్ కరెంట్, వీధి దీపాలు, కరెంటు స్థంభాలు, రోడ్డుకు ఇబ్బంది కరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కాలనీ వాసులు కార్పోరేటర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్యను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సాధ్యమైనంత తొందరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాకేష్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏఈ రణధీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, హార్టికల్చర్ సూపర్‌వైజర్ రాజేష్, చైతన్యనగర్ కాలనీ మాజీ అద్యక్షులు భూపాల్‌రెడ్డి, బిజెపి చేనేత మోర్చా కన్వీనర్ రఘురామ్‌నేత, బిజెపి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్నువర్ధన్‌రావు, నాయకులు శ్రావణ్‌రెడ్డి, కాలనీ గౌరవాధ్యక్షులు జ్ఞానేశ్వర్‌గౌడ్, అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్‌రెడ్డి, సికిందర్‌రెడ్డి, కోశాధికారి అంజయ్యగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, సలహదారులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుహాసిని, దీప, రాజేందర్, లక్ష్మినారాయణ, చలపతిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు,.

## ఉస్మానియా ఆసుపత్రిలో ఫారీన్ బాడీ శస్త్ర చికిత్సను నిర్వహించిన గ్యాస్ట్రో ఎంటారాలజీ వైద్య నిపుణులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రి వైద్య నిపుణులు మరోసారి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి వైద్య రంగంలో సరికొత్త రికార్డును సృష్టించారు. 21ఏళ్ళ మహ్మద్ సోహెల్ అనే ఖైదీ సోమవారం వైద్య చికిత్సకోసం జైలు సిబ్బంది ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. ఈ ఖైదీ ఫారీన్ బాడీతో బాధపడుతున్నాడు. ఇతన్ని ఉస్మానియా 7వజనరల్ సర్జరీ డిపార్టుమెంట్ ప్రొ.డా. బి.రమేష్ కుమార్‌ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు గ్యాస్ట్రోఏంటోరాలజీ డిపార్టుమెంట్ వారు ఖైదీ శరీరంలో పేరుకుపోయిన ఫారీన్ బాడీని తొలగించడంతో ఆపరేషన్ తర్వాత ఖైదీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. ఖైదీకి ఫారీన్ బాడిని తొలగించడంలో గ్యాస్ట్రోఏంటారాలాజీ డిపార్టు మెంట్, జనరల్ సర్జరీ వైద్య నిపుణులు,వైద్య సిబ్బంది ఎంతో కృషి చేసినందుకు వారం దరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా.బి. నాగేందర్ చెప్పారు.



రాధిక రచనలపై సమీక్షః వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో మంగిపూడి రాధిక రచనలపై సమీక్షాప్రసంగ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్,డా.జే.చెన్నయ్య, వంశీరామరాజు, ఆచార్య టి.గౌరీశంకర్, డా.వద్దేపల్లి కృష్ణ, డా.శంకరనారాయణ, డా.తిరునగరి దేవకీదేవి, డా.కేతవరపురాజ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా.తెన్నేటిసుధాదేవి, శైలజ సుంకరపల్లిలు సభను సమన్వయం చేసారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# తెలంగాణలో అద్భుతమైన వృద్ధిని సాధించిన రాక్ స్టార్మ్ డిస్టిలరీస్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఆల్కహాలిక్ పానీయాల కంపెనీ రాక్ స్టార్మ్ డిస్టిలరీస్, 2021 చివరి త్రైమాసికంలో రాష్ట్రంలో ప్రారంభించినప్పటి నుండి తెలంగాణలో గణనీయమైన వేగంతో అభివృద్ధి చెందిందని పేర్కొంది. నాణ్యత పట్ల తిరుగులేని నిబద్ధతతో, సంస్థ తెలంగాణ మార్కెట్లో మూడు ప్రముఖ బ్రాండ్లను విజయవంతంగా ప్రవేశపెట్టిందనీ అవి బారెంట్స్ ప్రీమియం విస్కీ, రాయల్ ఏస్ విస్కీ మరియు బిగ్ బాస్ బ్రాందీ లని సంస్థ ప్రతినిధులు తెలిపారు.రాక్ స్టార్మ్ డిస్టిలరీస్ సుమారుగా 1,56,000 బాటిళ్ల వార్షిక అమ్మకాల సంఖ్యను నమోదు చేసింది మరియు పరిశ్రమలో దాని ప్రాముఖ్యతను ప్రదర్శించింది. బ్రాండ్లకు అంకితమైన టై అప్ బాట్లింగ్ యూనిట్ విస్తారమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది, సంవత్సరానికి 540,000 లక్షల లీటర్లను ఆశ్చర్యపరిచే సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తుంది.బారెంట్స్ ప్రీమియం విస్కీ మరియు బిగ్ బాస్ బ్రాందీల పెరుగుదల గమనించదగినది, బారెంట్స్ మునుపటి సంవత్సరం కంటే మెచ్చుకోదగిన 35% వృద్ధిని సాధించారు మరియు తెలంగాణ రాష్ట్రంలో 53% వృద్ధి రేటుతో బిగ్ బాస్ బ్రాందీ దూసుకుపోతోంది.రాక్ స్టార్మ్ డిస్టిలరీస్ యొక్క మొత్తం విజయానికి తెలంగాణ మార్కెట్ గణనీయమైన సహకారిగా నిరూపించబడింది, డిసెంబర్ 2023 వరకు 10% వార్షిక వృద్ధిని సాధించింది. రాక్ స్టార్మ్ డిస్టిలరీస్ డైరెక్టర్ వినయ్ రతన్ ఖరే, తెలంగాణ కీలక పాత్రను నొక్కి చెప్పారు. ప్రీమియం ఆల్కహాలిక్ పానీయాల ఉత్పత్తులకు కీలకమైన మార్కెట్. తెలంగాణ మాకు కీలకమైన మార్కెట్, మరియు మా విలువైన కస్టమర్ల కోరికలకు సరిపోయే ఖచ్చితమైన లిబేషన్లను రూపొందించడానికి మరియు పంపిణీ చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. రాక్ స్టార్మ్ డిస్టిలరీస్ అభివృద్ధి చెందుతూనే ఉంది, అసాధారణమైన ఉత్పత్తులను అందించడం మరియు మా విస్తరణకు మా నిబద్ధత. పాదముద్ర కదలకుండా ఉంటుంది.వృద్ధి మరియు విస్తరణకు ఇంధనంగా, రాక్ స్టార్మ్ డిస్టిలరీస్ రూ. దేశవ్యాప్తంగా వచ్చే 3-4 సంవత్సరాల్లో 100 . ఈ వ్యూహాత్మక. పెట్టుబడి మార్కెట్లో కంపెనీ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది మరియు దాని ఉత్పత్తి సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ టర్నోవర్ దాదాపు రూ. 400 కోట్లకి చేరుకుందని తెలిపారు.

# అమీర్ పేట మెట్రో స్టేషన్‌లో ఉన్న ఆస్టర్ ప్రైమ్ క్లినిక్‌లో ప్రతి సోమ, గురువారం ఉచిత కార్డియాక్ శిబిరం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అమీర్ పేట మెట్రో స్టేషన్ ఆవరణలో ఉన్న ఆస్టర్ ప్రైమ్ క్లినిక్ ప్రతి సోమ వారం, గురు వారం నాడు ఉచిత కార్డియాక్ క్యాంప్ ను నిర్వహిస్తున్నారు. ప్రతి వారం సోమ, గురు వారాలలో సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకూ నిర్వహించబడే ఈ ఉచిత క్యాంప్ లో కార్డియాలజిస్టు ప్రత్యేక పర్యవేక్షణలో ఉచితంగా రక్త పరీక్షలు, బిపి, షుగర్ టెస్ట్ లతో పాటూ ఈ సీ జీ నిర్వహిస్తారు. రిపోర్టుల ఆధారంగా కార్డియాలజిస్టు లు అవసరమైన వారికి వైద్య సూచనలు అందిస్తారు. ఈ క్యాంప్ నిర్వహమలో భాగంగా మొదటి రోజు 20 మంది మెట్రో ప్రయాణీకులు క్యాంప్ లో పాల్గొని అవసరమైన పరీక్షలు చేయించుకొన్నారు. వీరందరికీ డా. వికాస్ కడియాల, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు వైద్య సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డా. వికాస్ కడియాల మాట్లాడుతూ నేటి ఒత్తిడి తో కూడిన జీవన విధానంలో గుండెపై పడే ఒత్తిడిని తద్వారా శరీరం అందిస్తున్న వార్నింగ్ సిగ్నల్స్ ను సరైన సమయంలో అందిపుచ్చుకోక పోవడంతో ఎందరో అకస్మాత్తుగా గుండె పోటుకు గురవుతున్నారని అన్నారు. మంచి ఆరోగ్యకరమైన జీవన విధానాలను పాటించే వారిలో కూడా ఈ మధ్య గుండె సంబంధిత ఇబ్బందులు కనిపించడం ఎక్కువైందని అన్నారు. ఇలా అకస్మాత్తుగార వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కోవాలంటే నియమిత కాలంలో పరీక్షలు చేయించుకోవడమే సరైన పరిష్కారామని చెప్పారు. ఆస్టర్ ప్రైమ్ వారు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సదుపాయాన్ని అందరూ వినియోగి ంచుకోవాలని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ విజ్ఞప్తి చేసింది.

# రియల్ ఎస్టేట్ రంగంలో సేవలను అందిస్తున్న వారి కోసం హైబిజ్ టివి రియాల్టీ అవార్డ్స్ 2024

## రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తున్న సంస్థలకు ప్రముఖులకు 50 కి పైగా అవార్డులు, నామినేషన్‌లకు ఆహ్వానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:మహా సిమెంట్స్ సమర్పించు హైబీజ్ రియాల్టీ అవార్డ్స 2024 అవార్డుల నామినేషన్ల ప్రక్రియ మరియు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సంబంధించి హైదరాబాద్, మాసబ్ ట్యాంక్లోని గోల్కొండ హోటల్లో మంగళవారం మీడియా సమావేశం జరిగింది. కార్యక్రమంలో అవార్డుల నామినేషన్ల పోస్టర్ తో పాటు అవార్డును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వి.రాజశేఖర్ రెడ్డి,కడాయ్ హైదరబాద్ ప్రెసిడెంట్, పి.నర్సింహా రెడ్డి,డైరెక్టర్, వీర ఆర్ఎంసీ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ , అదితి శ్రీమాల్, డైరెక్టర్, ఫార్చున్ ఆర్ట్ ఎల్ ఈడీ లైటింగ్, ప్రకాష్ రాగి, డైరెక్టర్ రాగి రాగి తో పాటు ఎం. రాజగోపాల్ , ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, హైబిజ్ టీవీ తెలుగు నవ్ పాల్గొన్నారు. ఈ ఈవెంట్ కు టైటిల్ స్పాన్సర్ గా మహా సిమెంట్స్ వ్యవహరిస్తోంది. అలాగే వీర కాంక్రీట్ , హౌసింగ్ ఫైనాన్స్, నాగార్జున టి.ఎం.టి , ఫార్చ్యూన్ ఆర్ట్ ఎల్ ఈ డి లైటింగ్స్,సుధాకర్ పైప్స్ ఫిట్టింగ్స్, బెల్జిన్ వైర్స్ కేబుల్స్ , పెట్ హోమ్ ఆటోమేషన్, అభిమన్య డోర్స్, పవర్ టెక్ ట్రాన్స్ఫార్మర్స్ మరియు టఫ్ స్టోన్స్ బ్లాక్స్ పెవర్స్ తమ సహకారాన్ని అందిస్తున్నారనీ నిర్వాహకులు వెల్లడించారు.

**నామినేషన్లకు ఆహ్వానం ..** రియల్ ఎస్టేట్ రంగంలో గత దశాబ్దాలుగా ఉత్తమమైన సేవలను అందిస్తూ ఈ రంగంలో రాణిస్తున్న ప్రముఖులను హైబీజ్ రియాల్టీ అవార్డ్స 2024 ద్వారా ఘనంగా సత్కరిస్తూ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తోంది. జనవరి 25 వ తేది, హెచ్ఐసిసి నోవోటల్ లో ఈ అవార్డుల వేడుక జరుగనుంది. అవార్డుల కోసం వచ్చిన నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో భాగంగా హైబిజ్ టివి రియాల్టీ అవార్డ్స జ్యూరీ కమిటీలో రియాల్టీ రంగంతో పాటు విభిన్న రంగాల్లో వున్న జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణుల చేత అవార్డుల ఎంపిక జరుగనుంది. ఇందులో పరిశ్రమ అనుభవం, ప్రాజెక్ట్ కౌంట్, ప్రాజెక్టు వ్యయ ప్రమాణాల ఆధారంగా వివిధ విభాగాలలో 50 కి పైగా అవార్డులను జ్యూరీ కమిటీ నామినేట్ చేయనుంది.డిజిటల్ మీడియా రంగంలో సరి కొత్త పద్ధతిలో అత్యుత్తమంగా రాణిస్తున్న హైబిజ్.టివి భారత దేశంలో డిజిటల్ బిజినెస్ న్యూస్ ఛానెల్ లో ఒకటి. ప్రతి రోజు 5 లక్షలకు పైగా వీక్షకులను కలిగి విభిన్న రంగాలలో ప్రతిభను కనబరుస్తున్న వారి కథనాలను వీక్షకులకు అందించే ప్రయత్నం చేస్తుంది.నిష్పాక్షిక మరియు పారదర్శకతతో రియల్ ఎస్టేట్ రంగంలో విజయం సాధించిన వారి కృషిని గుర్తిస్తూ.. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో తమ సహకారాన్ని అందిస్తూ సామాన్యుడి ఇంటి కలను సాకారం చేస్తున్న వారి కృషిని గుర్తింపు గా ఈ అవార్డుల ను అందిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా దీపాదాస్ మున్షి నియమితులైన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎండి మోయిజ్ ఆమెను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.





ఎక్సైజ్ అండ్ టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .

# అపోలోలో విజయవంతంగా మినిమల్లీ ఇన్వాసివ్ చికిత్స

### - గతంలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన పదహారేళ్ల బాలుడికి చికిత్స




హైదరాబాద్, మేజర్ న్యూస్; శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పితో బాధపడుతున్న 16 ఏళ్ల బాలుడికి అపోలో మెడికల్ కాలేజీకి చెందిన కార్డియాలజిస్ట్ లు అత్యంత క్లిష్టమైన మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియలో విజయవంతంగా చికిత్స చేశారు. పుట్టుకతో వచ్చే గుండె జబ్బుతో 15 ఏళ్ల క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించారు. ఇప్పుడు సమస్య రావడంతో ఈ చికిత్స చేశారు. ఈ వివరాలు వెల్లడించేందుకు హైదరాబాద్‌లోని అపోలో మెడికల్ కాలేజీలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలుడు, ఆయన తల్లిదండ్రులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మనోజ్ అగర్వాల్, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్ గుప్తా మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు వైద్యుల మాటల్లోనే..

'శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పితో ఈనెల 2వ తేదీన అపోలో మెడికల్ కాలేజీకి 16 ఏళ్ల బాలుడిని ఆయన తల్లిదండ్రులు తీసుకొచ్చారు. ఈ బాలుడికి 15 ఏళ్ల క్రితం అనగా 2007లో పుట్టుకతో వచ్చే గుండె జబ్బుతో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించారు. గుండెలోని రెండు దిగువ గదుల మధ్య పెద్ద రంధ్రం, ఊపిరితిత్తులకు ప్రవహించే మార్గాన్ని అడ్డుకోవడంతో పుట్టుకతో వచ్చే గుండె జబ్బు టెట్రాలజీ ఆఫ్ ఫాలోట్‌ను సరిచేయడానికి ఆ శస్త్రచికిత్స చేశారు. ఎకో, కార్డియాక్ ఎంఆర్ఐలతో చేసిన దానిలో కుడి జఠరిక (ఆర్ వీ) పనితీరు సరిగా లేదని వెల్లడైంది. ఊపిరితిత్తుల కవాటం నుంచి ఆర్ వీ లోకి లీకేజ్, గుండె కుడి వైపున వ్యాకోచం కలిగిస్తుంది. టీ వో ఎఫ్ తరువాత ఇది సాధారణం. ఎందుకంటే అవుట్‌ఫ్లో ట్రాక్ట్ ఆర్టిఫికల్ ప్యాచ్‌తో తెరవబడుతుంది. ఇది అర్ వీలోకి రక్తం లీకేజీకి దారితీస్తుంది. కాలక్రమేణా బలహీనమైన పనితీరు, గుండె కుడి వైపు విస్తరణకు దారితీస్తుంది. ఇది 16-17 ఏళ్ల వయస్సులో మరింత రోగలక్షణంగా మారుతుంది. పల్మనరీ వాల్వ్ (ఇది ఆర్ వీ, ఊపిరితిత్తుల ధమని మధ్య ఉంటుంది) స్థానంలో మళ్లీ ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం' అని అన్నారు.

'అపోలో మెడికల్ కాలేజీలో అత్యంత క్లిష్టమైన ఇన్వాసివ్ ప్రక్రియతో చికిత్స చేశాం. సమస్య సంక్లిష్టంగా ఉన్నప్పటికీ కార్డియాలజిస్టులు ఓపెన్ హార్ట్ సర్జరీని ఎంచుకోకూడదని అనుకుంటారు. రెండో సర్జరీ ఎప్పుడూ కష్టంగానే ఉంటుంది. చాలా సమస్యలు ఉంటాయి. రికవరీ కోసం ఐసీయూలో ఎక్కువ కాలం (7 నుంచి10 రోజులు) ఉండాల్సి ఉంటుంది.



కాప్రా,మేజర్ న్యూస్:మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో డివిజన్ సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు జరగాల్సిన పనులు వంటి అంశాలపై సమీక్ష సమావేశం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించాలని, ప్రపోజల్ లో ఉంచిన పనులకు జాప్యం లేకుండా వీలైనంత త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి పాల్గొన్నారు.



అయోధ్యలోని రామమందిర మహా ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముందు హైదరాబాద్ కొంపల్లిలోని సుబిషి గౌతమి అపార్ట్‌మెంట్‌లో ప్రభు శ్రీరాముని పల్లకి యాత్ర పూజను ఘనంగా నిర్వహించారు.

# పారిశుద్ధ్య కార్మికుల రక్షణ జిహెచ్ఎంసి ప్రధాన లక్ష్యం

## - డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తార్నాక లోని వారి క్యాంప్ కార్యాలయం వద్ద శానిటేషన్ సిబ్బందిలకు పీ పీ ఈ కిట్లను మరియు వ్యక్తి గత సంరక్షణ సామగ్రి ని పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ హైదరబాద్ నగరాన్ని పరిశుద్ధ కార్మికులు సూర్యోదయం కంటే ముందే వేకువ జమున నగరాన్ని అనునిత్యం సబ్రపరుస్తు, పజల ఆరోగ్యాని కపడుతున్న కార్మికులు అభినందనీ యులు, వారికి ప్రజలు సహకరిస్తూ చేత ను ఎకడ పడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లను ఉపయోగించాలని కోరారు, ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవం తమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న కార్మికులు ఆరోగ్యానికి దృాఎష్టిలో పెట్టుకొని వాటికి మాస్కులు,కొబ్బరి నూనె, షూస్, శానిటైజర్ తో కూడిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ వెంకటరమణ, శానిటేషన్ సూపర్వైజర్లు మరియు జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సనాతన ధర్మంలో యజ్ఞయాగాదులకు ప్రముఖ స్థానం

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : హిందూ సనాతన ధర్మంలో యజ్ఞయాగాదులకు ప్రముఖ స్థానం ఉందని, ప్రకృాఎతి, ప్రజల సంక్షేమం కోసం మునులు, రాజులు అనేక రకాల యాగాలను నిర్వహించేవారని, అటువంటి యాగాల్లో ఒకటి చండీయాగం. ఈ యాగం వలన ఆయు, ఆరోగ్య, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం బాచుపల్లి శ్రీ సప్త మాతృాఎక దేవస్థానం వద్ద కాసాని కుటుంబ సభ్యులు, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సప్తమాతృాఎక రాధమ్మ దేవిల, (పుష్కర కుంభాభిషేక సహిత) శతచండి యాగ పూర్ణాక పుష్కర మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజుల సుజాత, ఆగం రాజు ముదిరాజ్, కోలన్



వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి 16వ డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షులు సభిత జలంధర్ రెడ్డి, రజిత రెడ్డి, నాయకులు, బాచుపల్లి ప్రాంత వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజు ఆకట్టుకున్న శ్రీ రామ రాజ్యం ప్రవచన సప్తాహం

## ప్రవచన కర్త పినాకపాణి శర్మను గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహుకరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం వారి సహాయ సహకారంతో స్థానిక గ్రంథాలయ భవన ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 7వ రోజు శీ రామ రాజ్యం ప్రవచన సప్తాహం కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకున్నది. కార్యక్రమంలో పండితులు పెద్దలు ఆచార్య వాసుదేవ, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మంగపతిరావు, ప్రఖ్యాత వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి, సామాజిక సేవకులు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడిపి అద్యక్షులు గద్దె విజయ్‌నేత, సుగ్గున శ్రీరాములు, వి. జనార్దన్‌రావు, ప్రభాకర్‌రావు, సీతారామశర్మ, లక్ష్మణరావు, తాతయ్య, రామలింగేశ్వర్‌రావు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆచార్య వాసుదేవ ఆశీస్సులతో హిందూ ధర్మం విశిష్టత, ఆచరణ, ఆవశ్యకత విషయాలు వివరించారు. తదుపరి ప్రవచన కర్త చెరువు పినాకపాణి శర్మ చే శ్రీ రామరాజ్యం ప్రవచనం ద్వారా 7వ రోజు సప్తాహం సాగింది. ప్రవచన కార్యక్రమం అనంతరం ప్రవచన కర్తను గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికతో పెద్దల సమక్షంలో సత్కరించారు. ప్రవచన 7 రోజుల సప్తాహంలో పాల్గొన్న మహిళలను జాగృతి అభ్యుదయ సంఘం తరపున చేతి సంచులు ఉచితంగా సంఘ కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అందరికి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున సుగ్గున శ్రీరాములు, వనస్థలిపురం భక్త సమాజం తరుపున సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత్ దర్శన్‌లో భాగంగా 14 మంది ట్రైనీ ఐ.ఎ.ఎస్. అధికారులు మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు వారితో ముఖాముఖీగా మాట్లాడుతూ విధి నిర్వహణలో వచ్చే సవాళ్లను సమర్థవంతంగా ఏలా ఏదుర్కొవాలో వారికి సూచించారు. ప్రతి ఒక్కరు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారని ఆకాంక్షిస్తు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# టీఎస్ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి ని మంగళవారం ఆయన ఫేషీలో కలసి శాలువ పుష్పగుచ్చంతో సన్మానించి ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించిన స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి. ప్రధానంగా వెల్ ఫేర్ కమీటీలను రద్దు చేసి యూనియన్లకు అనుమతించాలని, 2019 సమ్మె కాలంలో పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలి,చనిపోయిన ఉద్యోగుల మరియు మెడికల్ ఆన్ ఫిట్ అయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలి, విలీన పక్రీయ పూర్తిచేసి అపాయింట్ డేట్ ప్రకటించాలి, 2017,2021 వేతన సవరణ పూర్తిచేయాలనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ సి రాష్ట్ర కమీటీ కలువడానికి సమయం కేటాయించాలని ,కార్మికుల సమస్యల పై వివరంగా సీఎంకు విన్నవించుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞాపన చేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం సంక్రాంతి పండుగ తర్వాత ఇస్తానని అప్పుడు అన్ని విషయాలు మాట్లాడుదామని హామి ఇచ్చినట్లు రాజిరెడ్డి పేర్కొన్నారు.

# అయోధ్య శ్రీ రాములవారి అక్షింతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీ రాములవారి అక్షింతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృాఎతమని జర్నలిస్ట్ కాలనీ మహిళలు పేర్కొన్నారు. మంగళవారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సరఫరా చేసిన శ్రీ రాముడి అక్షింతల వితరణ కార్యక్రమం నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు నడుమ కాలనీ వీధుల్లో అక్షింతలతో కూడిన కలశాన్ని ఊరేగిస్తూ గడపగడపకు అక్షింతలను అందించారు. కాలనీ మహిళలు జ్యోతులతో హారతులు పట్టి అయోధ్య రాముడి అక్షంతలను పొందారు. శ్రీరాముడి అక్షింతలను స్వీకరించే క్రమంలో మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కాలనీలోని సబ్ స్టేషన్ వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు అన్ని రోడ్ల మీదుగా కొనసాగించి ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ లాలయ్య, దామెర జగదీశ్వర్ గుప్తా, మందడి మారుతి కుమార్, మహేష్, మల్లికార్జున్, రాము యాదవ్, గోవిందరావు, రమేష్, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, దాలి నాయుడు, ప్రసాద్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు వాణి, కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కూకట్ పల్లి నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా భాద్యతలు చేపట్టిన కృాఎష్ణ మోహన్ కి తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ మీడియా విభాగం ఇన్చార్జి ఎర్ర యాకయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి, మోహాన్ నాయక్ , మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యారా శ్రీనివాస్ , మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.